క్లుప్తంగా

మావోయిస్టుల స్మారక స్థూపాల కూల్చివేత

చర్ల: సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో గురువారం పోలీసు బలగాలు మావోయిస్టుల స్మారక స్థూపాలను కూల్చివేశాయి. జూలై 28 నుంచి ఆగస్టు 3 వరకు మావోయిస్టు పార్టీ నిర్వహిస్తున్న అమరవీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో బీజాపూర్ జిల్లాలోని మద్దేడు అటవీ ప్రాంతలో డీఆర్‌జీ, బస్తర్ ఫైటర్స్, సీఆర్‌పీఎఫ్, ఎస్టీఫ్ బలగాలు కూబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ సందర్భంలో మద్దేడు సమీపంలోని బందెపార -కొరంజెడ్ గ్రామాల సమీపంలోని అటవీ ప్రాంతంలో కనిపించిన రెండు మావోయిస్టుల స్మారక స్థూపాలను పోలీసులు కూల్చివేశారు.

వాహన తనిఖీలు

కరకగూడెం: మావోయిస్టుల వారోత్సవాలు నేపథ్యంలో మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గురువారం కరకగూడెం ఎస్సై రాజేందర్ పలు గ్రామాల్లో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత

మణుగూరుటౌన్: సింగరేణి ఏరియా ఆస్పత్రిలో సీనియర్ ఫార్మసిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న బొర్రయ్య కుమారుడు సీహెచ్ విజయ్ ఐఐఎం కాశీపూర్‌లో (ఎంబీఏ) చదువుతున్నాడు. కాగా విజయ్ ప్రతిభను గుర్తించి జీఎం దుర్గం రాంచదర్ గురువారంరూ.1.48 లక్షల చెక్కును ప్రోత్సహంగా ఫార్మసిస్ట్‌కి జీఎం కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు పాల్గొన్నారు.

బూర్గంపాడు: చదువులకు ఆర్థిక సమస్యను ఎదుర్కొంటున్న నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థిని యడమ కంటి యామినికి చేయూత ట్రస్ట్ ప్రతినిధులు గురువారం రూ.8వేల ఆర్థికసాయాన్ని అందించారు. ఎంపీడీఓ జమలారెడ్డి చేతుల మీదుగా అందించారు. పాల్వంచ ఎంపీడీఓ చంద్రశేఖర్ రెడ్డి, ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, కైపు నాగిరెడ్డి, జక్కిరెడ్డి మల్లారెడ్డి, గాదె నర్సిరెడ్డి, కొంద్రు వెంకటేశ్వర్లు, సెనగ మల్లేశ్వరరావు, తమ్మినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సర్కారు బడుల పరిశీలన

మణుగూరుటౌన్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని మణుగూరు ఓసీ ప్రభావిత ప్రాంతంతో పాటు విజయనగరం, రామానుజవరం, కమలాపురం, అన్నారంతో పాటు గాంధీబొమ్మ సెంటర్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో సింగరేణి సీఎస్ఆర్ ద్వారా ఫర్నీచర్ వంటి మౌలిక వసతులు అందించనుండగా.. ఈ మేరకు గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు సేకరించారు. ఎంఈఓ వీరస్వామితో కలిసి 17 ప్రభుత్వ పాఠశాలల్లో పర్యటించినట్లు, వివరాలు సేకరించినట్లు సింగరేణి అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సింగరేణి కమిటీ సభ్యులు మణుగూరు ఓసీ పీవో శ్రీనివసచారి, డీజీఎం(పర్సనల్) సలగల రమేశ్, సివిల్ ఏజీఎం వెంకటేశ్వర్లు, ఎస్టేట్స్ అధికారి రాజు, పాఠశాలల హెచ్ఎం, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త కర్నె రవి తదితరులు ఉన్నారు.

తీర్పు హర్షణీయం

పినపాక: ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాల పోరాటం చేసిన అనంతరం సుప్రీంకోర్టు రాష్ట్రాలకు ఎస్సీ వర్గీకరణలో పూర్తి హక్కులు ఉన్నాయని ప్రకటించడంపై ఎమ్మార్పీఎస్ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బయ్యారం క్రాస్ రోడ్‌లో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ పోరాటం ఫలించిందని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు వల్లెపోగు వెంకటేశ్వర్లు అన్నారు.

ములకలపల్లి: సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సానుకూలంగా తీర్పు రావడంతో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు చేశారు. జగన్నాథపురంలో బాణసంచా కాల్చారు. మిఠాయిలు పంచిపెట్టారు. నాయకులు కనకం వెంకటేశ్వర్లు, వెంకన్న, ప్రసాద్, రవి. సతీశ్, బండ్ల బుజ్జి, లక్ష్మయ్య, కృష్ణవంశీ, వెంకటేశ్వర్లు, సాయి, సుధాకర్, వాసు పాల్గొన్నారు.

బోనాల సందడి

అశ్వారావుపేటరూరల్: మండలంలోని కావడిగుండ్ల గిరిజన గ్రామంలో ఆషాడ మాసం సందర్భంగా బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు, యువతులు మేళతాళాల నడుమ పురవీధుల గుండా బోనాలను ఊరేగించి ముత్యాలమ్మ, గుబ్బల మంగమ్మ తల్లి అమ్మవార్లకు అందించారు. మొక్కులు తీర్చుకున్నారు.

విజయవంతం చేయాలి

గుండాల: ఈనెల తొమ్మిదవ తేదీన నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకోవాలని గుండాల మండల కేంద్రంలో ఆదివాసి నాయకులు పిలుపునిచ్చారు. ఆదివాసి సంఘాల, రాజకీయ పార్టీల ఉమ్మడి సమావేశం గురువారం వి.సి దొర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీఎఫ్ జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, కాంగ్రెస్ మండల నాయకులు పాపారావు, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు, కోడెం వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఏఐటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఈసం కృష్ణ, ఏ.ఎస్పీ మండల అధ్యక్షులు పూనేం రమణబాబు,పూనేం శ్రీను, గోవింద నరసింహారావు, ఏ.ఎస్పీ పూనేం వసంత్, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

- ఐసీడీఎస్ అధికారుల సూచన
- ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాలు



అశ్వారావుపేటరూరల్: అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ రోజారాణి

అన్నపురెడ్డిపల్లి: తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ అన్నారు. గురువారం మండల పరిధిలోని కోయ కట్టుగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పుట్టినబిడ్డకు వెంటనే తల్లిపాలు తాగించాలని, బిడ్డ పుట్టిన దగ్గర నుంచి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. బిడ్డలకు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది విజయ, సీతమ్మ, రాములమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: తల్లిపాలతోనే చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, డబ్బా పాలతో అనేక అనర్థాలు వస్తాయని అశ్వారావుపేట సీడీపీఓ రోజా రాణి అన్నారు. గురువారం మండలంలోని నారాయణపురం సెక్టర్ పరిధిలోగల అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు ముర్రుపాలు, పోషకాహారంపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు పద్మావతి, వరలక్ష్మి, ఏఎన్ఎం పి.శాంతకుమారి, అంగన్‌వాడీ టీచర్లు ఎస్‌బీటీఎస్ లక్ష్మి, ఎస్.సావిత్రి, బి.రాధ, బి.రాణి, పి.వెంకాయమ్మ, ఎం.వెంకటమ్మ, ఆశ కార్యకర్తలు ఎస్.సావిత్రి, కె.లక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మణుగూరుటౌన్: తల్లిపాలు బిడ్డ ఎదుగుదలకు రోగ నిరోధక శక్తిని పెంపొందేందుకు సహకరిస్తుందని ఐసీడీఎస్ సీడీపీఓ జయలక్ష్మి అన్నారు. గురువారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సమితిసింగారం పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తల్లిపాలు బిడ్డలకు పట్టడం వల్ల సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని అన్నారు. అదేవిధంగా మణుగూరు ఐసీడీఎస్ మణుగూరు ప్రాజెక్ట్ మణుగూరు సెక్టార్ అన్నారం బెస్తగూడెం అంగన్‌వాడీ టీచర్లు కళావతి, శ్రావణి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఆదర్శనగర్, మామిడితోట అంగన్‌వాడీ కేంద్రాలలో శ్యామల, స్వరూపారాణి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో గర్భిణులు బాలింతలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

మూతబడిన అంగన్‌వాడీ కేంద్రం



కేంద్రాన్ని తెరిచి శుభ్రం చేస్తున్న ఆయా..

అశ్వారావుపేటరూరల్: టీచర్, ఆయా మధ్య జరిగిన వివాదం కారణంగా ఓ అంగన్‌వాడీ కేంద్రం పది రోజులుగా మూతబడింది. అశ్వారావుపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి ఊట్లపల్లిలోని అంగన్‌వాడీలో టీచర్ బండారి కేదారేశ్వరి, ఆయా తెల్లం రాములమ్మ మధ్య పని విషయంలో గొడవ జరిగింది. ఇది కాస్త పెరగడంతో సీడీపీఓ రోజారాణి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయాను నల్లబాడు అంగన్‌వాడీ కేంద్రానికి పంపించగా.. టీచర్ కేదారేశ్వరి మానసిక ఒత్తిడితో అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరారు. ఈనేపథ్యాన కేంద్రం మూతపడగా.. వ్యవహారం బుధవారం జిల్లా అధికారుల దృష్టికి వెళ్లింది. దీంతో ఆయా వచ్చి తాళం తీయగా ఇన్నాళ్లు తెరవకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై సీడీపీఓ రోజారాణి మాట్లాడుతూ కేంద్రం తెరవని విషయం నిజమేనని తెలిపారు. ఆయా జ్వరంతో చికిత్స పొందుతుండగా, టీచర్ అనారోగ్యానికి గురై సెలవు పెట్టడంతో సమీప కేంద్రం టీచర్ సహకారంతో లబ్ధిదారుల ఇళ్లకే పౌష్టికాహారం పంపించామని వివరించారు.

అనుచిత వ్యాఖ్యలు సరికాదు..



మణుగూరురూరల్: సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మణుగూరురూరల్: అసెంబ్లీ సమావేశాల్లో మహిళా ప్రజాప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను అంబేడ్కర్ సెంటర్‌లో దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశంలో సభాపతిగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులను ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం దారుణమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అడపా అప్పారావు, కుర్రి నాగేశ్వరరావు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ముద్దంగుల కృష్ణ, ఏనిక ప్రసాద్, వల్లభనేని రమణ, చెన్న కేశవులు, మహిళా నాయకురాళ్లు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం: అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని బీఆర్ఎస్ పార్టీ మహిళా మండలి మండల అధ్యక్షురాలు కాసు లావణ్య మండిపడ్డారు. ఈ మేరకు ఆమె గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎంపీపీ రేగా కాలిక, మహిళా నాయకురాలు సౌందర్య, పార్టీ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య, ప్రధాన కార్యదర్శి బుడగం రాము, ఉపాధ్యక్షుడు పోగు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఊకే రామనాథం నాయకులు కొంపెల్లి రామలింగం, బైరిశెట్టి రామారావు,కల్లూరి బాలయ్య,బొబ్బల నాగేంద్రబాబు పాల్గొన్నారు.

స్వయంగా మరమ్మతులు

దమ్మపేట: వరదల కారణంగా కోతకు గురైన మట్టి రోడ్డుకు మండలంలోని ఆర్లపెంట గ్రామస్తులు తామే గురువారం మరమ్మతులు చేసుకున్నారు. తమ గ్రామం నుంచి అడవి మార్గం గుండా పూసుకుంటకు వెళ్లే మట్టి రోడ్డు కోతకు గురి అయ్యింది. సంబంధిత అధికారులు ఎవరూ ఆ రోడ్డుకు మరమ్మత్తులు నిర్వహించకపోవడంతో వారే మట్టితో గుంతలను పూడ్చి, రోడ్డును పునర్నిర్మించుకున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ములకలపల్లి: మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వర్కా అజిత్ అన్నారు. సంఘ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ పుల్లారావుకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. కేజీబీవీలో పారిశుద్ధ్య లోపంతో జ్వరాల బారిన పడుతున్నారని అన్నారు. రాజు, రవి పాల్గొన్నారు.

తీర్మానం చేయాలి

భద్రాచలంఅర్బన్: భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బలుసు నాగసతీష్ పాల్గొని మాట్లాడుతూ.. భద్రాచల ప్రాంత ప్రజల గృహ నిర్మాణాల అవసరాల నిమిత్తం ఇసుక తక్కువ ధరకు ఇచ్చే విధంగా సభలో తీర్మానం చేయాలని కోరారు. భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ల నరేష్, మండల ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనకొండ ప్రసన్న, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు సరెళ్ల వెంకటేష్, ఆర్‌జి సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జీసీసీ మేనేజర్‌కు సన్మానం

దమ్మపేట: దమ్మపేట గిరిజన సహకార కార్యాలయంలో మేనేజర్‌గా విధులు నిర్వర్తించి, ఇల్లెందుకు బదిలీపై వెళుతున్న సుగ్గల నరసింహారావుకు, ఉద్యోగులు, స్థానిక నాయకులు కలసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం జీసీసీ కార్యాయలంలో సుగ్గల నరసింహారావుతో పాటుగా బదిలీపై వెళ్తున్న సేల్స్ మెన్ పోలరావును కూడా కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, సొసైటీ డైరెక్టర్ చిన్నశెట్టి సత్యనారాయణ, నాయకులు ఎర్రా వసంతరావు, రాజేష్, వెంకటరమణ, వేణు, గోపి పాల్గొన్నారు.

గ్రామసభ మళ్లీ వాయిదా

భద్రాచలంఅర్బన్: భద్రాచలం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామ సభ వరుసగా రెండో సారీ వాయిదా పడింది. గత నెల 18న గ్రామ సభ కోరం లేక వాయిదా పడగా, గురువారం నిర్వహించిన సభ ఐటీడీఏ పీఓ లేనందున వాయిదా పడింది. గ్రామ పంచాయతీ ఈఓ శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, డీఎల్పీఓ వెంకటరమణ పర్యవేక్షణాధికారిగా 18 అంశాలతో కూడిన ఎజెండాతో సభను ప్రారంభించారు. అయితే, పెసా చట్టం ప్రకారం గ్రామ సభ ప్రత్యేకాధికారిగా ఉన్న ఐటీడీఏ పీఓ సమక్షంలోనే నిర్వహించాలని మాజీ జెడ్పీటీసీ గుండు శరత్ లేవనెత్తడంతో వాయిదాపడింది.

బస్‌పాస్‌ల పంపిణీ

బూర్గంపాడు: టీజీఎస్ఆర్టీసీ భద్రాచలం డిపో ఆధ్వర్యంలో గురువారం బూర్గంపాడు మండల పరిషత్ కార్యాలయంలో దివ్యాంగులకు బస్‌పాస్‌లను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీఓ జమలారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులకు 50శాతం రాయితీతో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించేందుకు బస్‌పాస్‌లను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ బస్ విలేజ్ ఆఫీసర్లు సీహెచ్ రమేష్, బీఆర్‌కేరెడ్డి పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేత

దమ్మపేట: ఇటీవల నీటి గుంతలో పడి మృతి చెందిన విద్యార్థి వరుణ్‌కుమార్ తల్లిదండ్రులకు దమ్మపేట సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి రూ.10 వేల సహాయాన్ని ఆర్లపెంట గ్రామంలో అందించారు. ఈ కార్యక్రమంలో రావు గంగాధర్‌రావు, కేవి.సత్యనారాయణ, కొయ్యల అచ్యుతరావు, గూడపాటి వెంకట్రావు, యర్రగొర్ల రాధాకృష్ణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రుణమాఫీ అమలులో విఫలం

ములకలపల్లి: రుణమాఫీ పథకం అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల అధ్యక్షుడు గగులోతు శంకర్ విమర్శించారు. మండలకేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన అత్యధికమంది రైతులకు రుణమాఫీ పొందలేదని అన్నారు. అలా పొందని రైతులు బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ 88861 00097కు ఫోన్ చేయాలని సూచించారు. ప్రధాన కార్యదర్శి పూనెం నవీన్, నాయకులు తోట వెంకటేశ్వరరావు, రాంబాబు, పాయం నర్సింహారావు, జర్పుల శివ పాల్గొన్నారు.

గ్యారంటీల ఆలస్యంపై నిరసన



ములకలపల్లి: తహసీల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న మాస్‌లైన్ నాయకులు

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో గురువారం పలుచోట్ల నిరసన వ్యక్తం చేశారు. ఆయా మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయాలకు ప్రదర్శనగా వెళ్లి అక్కడ ధర్నాలు చేపట్టారు. తహసీల్దార్లకు వినతిపత్రాలు అందించి.. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇల్లు, పింఛన్, రేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్

డీటీగా సమ్మయ్య



పినపాక: స్థానిక డిప్యూటీ తహసీల్దార్‌గా పి.సమ్మయ్య గురువారం బాధ్యత స్వీకరించారు. గతంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసిన సమ్మయ్య తరువాత బదిలీపై ఆర్డీఓ కార్యాలయంలో భూసేకరణ విభాగంలో పనిచేశారు. పినపాక డిప్యూటీ తహసీల్దార్ ఎవరూ లేకపోవడంతో మళ్లీ బదిలీపై పినపాక వచ్చారు. పినపాక మండల ఆర్ఐ గా రమేష్ కూడా బాధ్యతలు స్వీకరించారు.

ఎఫ్ఆర్ఓగా ద్వాలియా

చర్లరూరల్: ఇటీవల జరిగిన అటవీశాఖ బదిలీలలో భాగంగా మణుగూరు ఫారెస్ట్ రేంజ్ అధికారిగా పనిచేస్తున్న ద్వాలియా చర్ల ఫారెస్ట్ రేంజ్ అధికారిగా బదిలీ అయ్యారు.

కళాశాల ప్రిన్సిపాల్‌గా నరేందర్

చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా యన్.నరేందర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. చర్ల ప్రతినిధుల సహకారంతో కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

పీఏసీఎస్ సీఈఓగా శ్రీనివాసరావు



ములకలపల్లి: ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) ములకలపల్లి శాఖ సీఈఓగా కుంచారపు శ్రీనివాసరావు పదవీ బాధ్యతలు స్వీకరించారు. గురువారం జరిగిన సంఘ సమావేశంలో ఇన్నాళ్లూ ఇన్‌చార్జ్ సీఈఓగా విధులు నిర్వహించిన మురళి స్థానంలో పూర్తిస్థాయి సీఈఓగా శ్రీనివాసరావును నియమిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. సంఘ చైర్‌పర్సన్ నడిపల్లి సునంద మాట్లాడుతూ.. సంఘ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

వైద్య శిబిరం

చర్లరూరల్: మండలంలోని కొయ్యూరు పీహెచ్‌సీ పరిధిలోని గుంపెనగూడెం గ్రామంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో 46 మందికి వైద్య పరీక్షలు చేసిన వైద్యాధికారి శ్రీధర్ కావలసిన వారికి మందులను పంపిణీ చేశారు. హెల్త్ సూపర్ వైజర్ రాంప్రసాద్,మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ శిరీష, ఆశా కార్యకర్త చంద్రకళ పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించండి

దుమ్ముగూడెం: రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీలలో పేరుకుపోయిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పారిశు పనులు చేపట్టాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారయణమూర్తి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పలు పంచాయతీ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ అధికారులకు అందజేశారు. తూరుబాక పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. మండల కార్యదర్శి కణితి రాముడు, నాయకులు తునికి కామేష్,బొల్లి వెంకట్రావు, దామెర్ల శ్రీనివాసరావు, జెట్టి రామకృష్ణ, గంట్ల సురేష్, రాయపూడి అనిల్, ఖాదర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి

దుమ్ముగూడెం: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెన్‌ను సవరించి వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు బొల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు.గురువారం తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తురుబాక గ్రామంలో కేంద్ర బడ్జెట్ ప్రతులను తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ వ్యవసాయ రంగానికి, భారతదేశ రైతాంగానికి భారంగా ఉందని, తక్షణమే సవరించి వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బిల్లా ముత్యాలరావు, గంప నాగిరెడ్డి, బొల్లి సాయిబాబు, కందుల నరసింహారావు, ఖాదర్ బాబు, ప్రసాద్, వెంకన్న, దివాకర్‌రావు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

దమ్మపేట: తెలంగాణ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా ప్రభుత్వం అందించే పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్మిక శాఖ అధికారి ఎండీ షర్ఫుద్దిన్ సూచించారు. గురువారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన పెయింటింగ్ కార్మికుల సమావేశంలో షర్ఫుద్దిన్ మాట్లాడుతూ.. పథకాల లబ్ధి కోసం ప్రతి కార్మికుడు ఈ శ్రమ్ కార్డుతో పాటుగా లేబర్ ఇన్సూరెన్స్ కూడా చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు నరాటి ప్రసాద్, బెజవాడ రాము, ధర్మ, మల్లిఖార్జున్, యూసఫ్ పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

మణుగూరుటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని కమలాపురం వెళ్లే రహదారి భారీ వాహనాల రాకపోకలతో గురువారం తెల్లవారుజామున రోడ్డు చప్టా పగిలి గుంతలా మారి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. స్థానికుల వినతి మేరకు తహసీల్దార్ రాఘవరెడ్డి హుటాహుటిన సిబ్బందితో మిషన్లు తెప్పించి మరమ్మతులు చేయించారు. తహసీల్దార్ రాఘవరెడ్డి, ఆర్ఐ లీలావతికి ఆయా గ్రామాల వారు ధన్యవాదాలు తెలిపారు.

న్యాయవాదుల సంతాపం

భద్రాచలంఅర్బన్: సీనియర్ న్యాయవాది వట్టికొండ సురేష్ బాబు మరణానికి భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సంతాపం ప్రకటిస్తూ మౌనం పాటించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.చైతన్య మాట్లాడుతూ.. సురేష్ బాబు సేవలను వివరించారు. భద్రాచలం జ్యూడిషియల్ ప్రథమశ్రేణి న్యాయమూర్తి ఎం.వెంకటేశ్వర్లు, న్యాయవాదులు ప్రసాదరావు, రావి రామ్ మోహన్ రావు, జయరాజు, శ్రీమన్నారాయణ, అరుణ్ చంద్, శ్రీనివాసాచారి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: జిల్లా సీనియర్ న్యాయవాది సురేష్‌బాబు మృతి చెందడంపై మణుగూరు ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ కోర్ట్ మెజిస్ట్రేట్ సూరిరెడ్డి, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు గురువారం సంతాపం తెలిపారు. కోర్ట్ ఆవరణలో రెండు నిముషాలు మౌనం పాటించి సురేష్‌బాబుకు నివాళ్లర్పించారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి దాసరి కవిత, న్యాయవాదులు కిషన్‌రావు, కందిమళ్ల నరసింహారావు, విజయ్‌రావు, నగేష్, బొక్కయ్య, సావిత్రి, రామ్మోహన్‌రావు, సర్వేశ్వరరావు, పోశం భాస్కర్, వెంకటరత్నం, అశోక్, అన్వేష్, రుద్ర వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌ను అరికట్టాలి

బూర్గంపాడు: మాదక ద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు ప్రజలంతా సహకరించాలని ఎస్సై నాగభిక్షం అన్నారు. బూర్గంపాడులోని ఐటీసీ ఎంఎస్‌కే, ప్రథమ్ వృత్తి విద్యాశిక్షణా కేంద్రంలో గురువారం విద్యార్థులకు, యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏఎస్సై సత్యం, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, నరేష్‌కుమార్ పాల్గొన్నారు.

తపాలా సేవలపై అవగాహన

భద్రాచలంఅర్బన్: తపాలా శాఖ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏఎస్పీ ఆశోక్‌కుమార్ కోరారు. తపాలా శాఖ ఆధ్వర్యంలో డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా గురువారం భద్రాచలం పట్టణంలోని బీఆర్ కాలనీలోని పోస్ట్ ఆఫీస్‌లో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోస్ట్ ఆఫీస్ లో లభిస్తున్న అన్ని రకాల ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ సేవలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో హెడ్ పోస్టమాస్టర్ రామ్మోహన్‌రావు, బీఆర్ కాలనీ, రాయాలయం ఎస్పీఎంలు రావికుమార్, భాస్కర శాస్త్రి, ఇతర పోస్టల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీపై హర్షం

అశ్వారావుపేటరూరల్: బ్యాంకుల్లో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని మామిళ్లవారిగూడెం గ్రామంలోగల దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ విగ్రహం వద్ద రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. గ్రామ నాయకులు తుట్టి మహేష్, ఇష్టిని కనకం, షేక్ షకీల్, తునికిపాటి గీతాచారి, వీర్నాల ఉమా, వగ్గెల లక్ష్మణ్‌రావు, రత్నాకర్, రైతులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

దుమ్ముగూడెం: ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలలో మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఎంపీడీఓ ముత్యాలరావు పిలుపునిచ్చారు. గురువారం ఐటీసీ మాస్క్ బంగారు భవిష్యత్ వారి సహకారంతో ములకపాడులో బయోడెవర్సిటీ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మొక్కలను నాటి సంరక్షించడం వల్ల మంచి వాయువును అందజేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ సుకన్య, పంచాయతీ కార్యదర్శి సాహితి, టీఏ ఉషారాణి, సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్ అజయ్, గీత, మైరాడ సోషల్ మొబిలైజర్ రాజు, నవీన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆహారం పంపిణీ

భద్రాచలంఅర్బన్: ఇటీవల గోదావరి వరదలతో ముంపు గురైన భద్రాచలం పట్టణంలోని అశోక్‌నగర్ కొత్త కాలనీ, ఏఎంసీ కాలనీ వరద బాధితులకు ఇందిరా క్రాంతి పథం మండలం మహిళా సమైక్య సభ్యులు పునరావాస కేంద్రంలో ఆహారం అందజేస్తున్నారు. గత నెల 27 నుండి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనంతో పాటు సాయంత్రం భోజన సదుపాయాన్ని తయారు చేసి అందిస్తున్నారు. వరద బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు రెవెన్యూ, పంచాయతీ అధికారులతో పాటు సెర్ప్ ఉద్యోగులు, అంగనవాడీ టీచర్లు సమన్వయంతో ప్రతిరోజు పురావస కేంద్రాలను సందర్శించి సదుపాయాలను కల్పిస్తున్నారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి



దమ్మపేట: మందలపల్లి రహదారిపై ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయా ప్రాంతాల్లో ధర్నాలు చేపట్టి ఎంపీడీఓ కార్యాలయాలకు చేరుకున్నారు. అక్కడి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి, ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. రోడ్ల పక్కన చెత్త పేరుకుపోయి, మురుగు కాల్వలు దుర్గంధం వెదజల్లుతున్నాయని, వీధిలైట్లు వెలగడం లేదని అన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



చర్లరూరల్: పంచాయతీ అధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బూర్గంపాడు: పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

మాజీ ఎంపీడీఓ మృతికి సంతాపం

దుమ్ముగూడెం: మండలంలో గతంలో ఎంపీడీఓగా విధులు నిర్వహించిన బెక్కంటి శ్రీనివాసరావు మృతికి బీఆర్ఎస్ నాయకులు సంతాపం తెలియచేశారు.గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ భద్రాచలం స్వగృహంలో మృతి చెందారు. మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు సంతాపం తెలియచేశారు.మాజీ ఎంపీడీఓ బెక్కంటి శ్రీనివాసరావు ప్రస్తుత కొత్త దంతేనం గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవి తండ్రి. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎత్యనారాయణమూర్తి, శ్రీకాంత్, రాము, వరప్రసాద్, సిద్ది మహేష్, జూనియర్ అసిస్టెంట్ సాయిబాబా ఉన్నారు.